॥ "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 07.03.2021 ॥

01. పల్లవి : అదె చూడరే మోహన రూపం ।
పది కోట్లు గల భావజ రూపం ॥ ॥ అదె ॥

02. చరణం : వెలయగ పదారువేల మగువలను ।
అలమిన ఘన మోహన రూపం ।
వలచిన నందవ్రజము గొల్లెతల ।
కులుకు చూపులకు గురియగు రూపం ॥ ॥ అదె ॥

03. చరణం : ఇందిరా వనిత నెప్పుడు తన పుర- ।
మందు నిలిపిన మోహన రూపం ।
కందువ భూసతి కౌగిటి సొంపుల ।
విందులు మరిగిన వేడుక రూపం ॥ ॥ అదె ॥

04. చరణం : త్రిపుర సతుల బోధించి రమించిన ।
అపురూపపు మోహన రూపం ।
కపురుల శ్రీ వేంకటపతియై ఇల ।
ఉపమించగరాని వున్నత రూపం ॥ ॥ అదె ॥

- - -